క్లుప్తంగా

పోలింగ్ స్టేషన్ తనిఖీ



పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లి, వన్‌పల్లి క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లను సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నార్మల్, క్రిటికల్ పోలింగ్‌స్టేషన్లను తనిఖీ నిర్వహించి మౌలిక సదుపాయాలు, భద్రత చర్యల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని ఇతర ప్రభుత్వ అధికారులు సిబ్బందితో ఎల్లప్పుడు అలర్టుగా ఉంటూ సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవత, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కేంద్ర బలగాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

రుద్రంగి: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రంగి ఎస్సై రాజేశ్ మాట్లాడుతూ శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించి ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొయ్యకాళ్ల కాల్చివేతతో నష్టం

- అన్నదాతలకు అవగాహన కరువు
- మొక్కలు, చెట్లు దహనం
- భూసారం దెబ్బతినే ప్రమాదం

ముస్తాబాద్: రైతులు వరి పంట కోతల అనంతరం కొయ్యకాళ్ల దహనం యథేచ్ఛగా చేస్తున్నారు. ఇరవై ఏళ్ల క్రితం వరకు కూలీలు వరి కోతలు చేపట్టేవారు. ఐదేళ్లుగా హార్వెస్టర్‌తో కోతలు చేపడుతున్నారు. ఈనేపథ్యంలో వరి చేలల్లో కొయ్యకాళ్లు పెద్ద సైజులో మిగులుతుంటాయి. వీటిని రైతులు కాల్చివేస్తుండడంతో పర్యావరణానికి ముప్పుగా మారింది. ముఖ్యంగా రైతులకు వరి చేలల్లో కొయ్యకాళ్లను కాల్చవద్దని చెప్పే వారు కరువయ్యారు. ముస్తాబాద్ మండలంలో 22 వేల ఎకరాల్లో వరి పంటలను ప్రతి సీజన్‌లో సాగుచేస్తున్నారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో వరి కోతల అనంతరం కొయ్యకాళ్లను దహనం చేస్తున్నారు.



నామాపూర్‌లో దహనమవుతున్న కొయ్యకాళ్లు

హరితహారం హరీ..

మండలంలో కొయ్యకాళ్లను కాల్చివేయడంతో పొలాలకు సమీపంలో హరితహారంలో నాటిన మొక్కలు, చెట్లు ప్రతి సీజన్లో దహనం అవుతున్నాయి. నామాపూర్ నుంచి ఆవునూర్ వెళ్లే దారిలో, గూడెం నుంచి రాంరెడ్డిపల్లె మీదుగా కొండాపూర్ వెళ్లే దారిలో రోడ్డు కిరువైపులా చెట్లు కాలిపోతున్నాయి. అలాగే బందనకల్ నుంచి చిప్పలపల్లి వరకు కామారెడ్డి, సిద్దిపేట ప్రధాన రహదారిపై మొక్కలు కాలుతున్నాయి. ముస్తాబాద్ నుంచి మోహినికుంట, ముస్తాబాద్ నుంచి ముచ్చర్ల వరకు ప్రధాన రహదారుల వెంట హరితహారం మొక్కలు హరీ మంటున్నాయి. ఏళ్లుగా కాపాడిన మొక్కలు, చెట్లు అగ్నికి ఆహుతి అవుతున్నా, సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారు.

మిత్ర పురుగులు దహనం

సాధారణంగా వరి చేలలో కొయ్యకాళ్లు కాల్చవద్దని వ్యవసాయాధికారులు మొత్తుకుంటున్నారు. కొయ్యకాళ్ల కాల్చివేయడంతో పంట పొలాల్లో ఉండే మిత్ర పురుగులు దహనం అవుతున్నాయి. ఇవి పంటలకు మేలు చేసేవిగా ఉంటాయి. కొయ్యకాళ్లను కాల్చినప్పుడు అగ్ని మంటలు చెలరేగి పొలం ఒడ్లకు ఉండే పచ్చదనం పోతుంది. అక్కడే ఉండే మిత్ర పురుగులు, పాములు, కప్పలు కాలిపోతున్నాయి. వరి కోతల అనంతరం పంట చేన్లలో తిరిగి పంటలు సాగు చేసే క్రమంలో కొన్ని మిత్ర పురుగులు ఉంటాయి. కొయ్యకాళ్లను కాల్చడం ద్వారా అవి కూడా మంటల్లో బూడిదవుతున్నాయి. కళ్లకు కనిపించని పురుగులు కాలడంతో పంటలకు కీడు కలుగుతుంది.

అవగాహన కల్పించాలి



కొయ్యకాళ్లను కాల్చడంతో భూములకు, చుట్టుపక్కల ఉన్న మొక్కలు, చెట్లకు నష్టం జరుగుతుంది. అధికారులు ఎన్నోసార్లు అవగాహన కల్పించారు. రైతులే స్వచ్ఛందంగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి.

– జనగామ శరత్‌రావు, ఎంపీపీ, ముస్తాబాద్

రైతులకే నష్టం



కొయ్యకాళ్లను కాల్చివేయడం ద్వారా జరిగే నష్టాలను ప్రతి సీజన్లో ఏఈవోల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. భూసారం దెబ్బతిని, మిత్ర పురుగులు నశిస్తాయి. కాల్చకుండా నీటిలోనే వాటిని కుళ్లిపోయేలా ఉంచడం వల్ల ఎరువుగా పనిచేస్తుంది.

– వెంకటేశ్, ఏవో, ముస్తాబాద్

అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి

- వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్



సుద్దాలలో ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న యువకులు

వేములవాడ/వేములవాడరూరల్/కోనరావుపేట/రుద్రంగి/చందుర్తి: వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని డీసీసీ అధ్యక్షుడు, వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ కోరారు. కోనరావుపేట మండలం సుద్దాలలో సోమవారం ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనతో గ్రామానికి ఒరిగిందేమి లేదన్నారు. చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరికలు..

మండలంలోని కనగర్తి, నిజామాబాద్ గ్రామాలకు చెందిన సుమారు వంద మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. వేములవాడరూరల్ మండలం చెక్కపల్లికి చెందిన 50 మంది యువకులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు షేక్ ఫిరోజ్‌పాషా, కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, కచ్చకాయల ఎల్లయ్య, బాల్‌రెడ్డి, గంగయ్య, వంగపెల్లి దేవరాజు, రమేశ్, అనిల్, మోహన్, తిరుపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, లచ్చయ్య, రాజయ్య, తిరుపతి, వకుళాభరణం శ్రీనివాస్ పాల్గొన్నారు. రుద్రంగికి చెందిన మారంపెల్లి రాజ్‌కుమార్, బోయిని నర్సయ్య, నంద్యాడపు మల్లేశం, బోనగిరి రాజయ్య, లక్ష్మీరాజం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి ఆహ్వానించారు. చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, తర్రె మనోహర్, సామ మోహన్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పల్లి గంగాధర్, గండి నారాయణ, దార్న మల్లేశం పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల మద్దతు

ప్రజాస్వామ్య తెలంగాణ కాంగ్రెస్, సీపీఐలతోనే సాధ్యమని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, పెన్నా సురేశ్, తాండ్ర ఆనందం, గుంటి వేణు అన్నారు. వేములవాడలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆది శ్రీనివాస్‌కు మద్దతు ప్రకటించారు. సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి కడారి రాములు, కోనరావుపేట మండల కార్యదర్శి జాన్సన్, కాంగ్రెస్ నాయకులుచంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పుల్కం రాజు, కూరగాయల శ్రీశైలం, కనికరపు రాకేశ్, అరుణ్ తేజచారి, తూం మధు, దేవరాజు, నర్సయ్య, దేవయ్య, శాంత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

'ఆది' వెంటే హమాలీ సంఘం

కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ వెంటే ఉంటామంటూ రుద్రంగికి చెందిన హమాలీ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. తమ సంఘం భవనానికి ఆహ్వానించి సన్మానించారు. బీఆర్‌ఎస్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ చేతి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

అవ్వా ... చేతి గుర్తుకు ఓటెయ్యాలే..

'అవ్వా.. చేతి గుర్తుకు ఓటెయ్యాలే..' అంటూ ఆది శ్రీనివాస్ కోరారు. చందుర్తి మండలం కిష్టంపేటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ రాగా.. ఎదురుగా వచ్చిన వృద్ధురాలితో మాట్లాడారు.



సిరిసిల్లలో దీపావళి సంబరాలు



సిరిసిల్లలో సంబరాల్లో ఇంటిల్లిపాది



ముస్తాబాద్‌లో శ్రీశివకేశవుల శోభాయాత్ర



రుద్రంగి: బాణాసంచా కాలుస్తున్న చిన్నారులు



బోయినపల్లిలో..



కోనరావుపేటలో..

దీపావళి వేడుకలు

జిల్లాలో దీపావళి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వ్యాపారస్తులు, గృహస్తులు ధనలక్ష్మి పూజలు మధ్యాహ్నం మొదలుకుని అర్ధరాత్రి వరకు కొనసాగాయి. టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దైవ దర్శనం కోసం భక్తులు గంటల తరబడి బారులు తీరి ఇష్టదైవాలకు మొక్కులు తీర్చుకున్నారు. ముస్తాబాద్‌లో శ్రీశివకేశవుల ఆలయంలో స్వామివారికి ప్రత్యేకంగా శోభాయాత్ర నిర్వహించారు.

– సిరిసిల్ల/సిరిసిల్లటౌన్/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/బోయినపల్లి/రుద్రంగి/కోనరావుపేట/వేములవాడఅర్బన్



వేములవాడలో దీపావళి వేడుకల్లో కుటుంబం



గంభీరావుపేట: లక్ష్మీపూజలో పాల్గొన్న కుటుంబం

ప్రజాకవి కాళోజీకి నివాళి



ఎల్లారెడ్డిపేటలో నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు

ఎల్లారెడ్డిపేట/చందుర్తి: ప్రజాకవి కాళోజీ నారాయణరావు వర్ధంతిని సోమవారం ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, చందుర్తి ప్రాథమిక పాఠశాలల్లో కాళోజీ 21వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ కాళోజీ ప్రజాసమస్యలపైనే ఇతివృత్తంగా కవిత్వం రచించారన్నారు. తెలంగాణ ప్రజానీకానికి ఎంతో సేవా చేశారన్నారు. ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నియామకం

స్పోర్ట్స్‌క్లబ్ కార్యవర్గం



ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట స్పోర్ట్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా ఎండీ ఆసిఫ్, ఉపాధ్యక్షులుగా జాగిరి హరిప్రసాద్‌గౌడ్, కొడిమ్యాల సాయిరామకృష్ణ, మొద్దు అజయ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులుగా ఎండీ రిజ్వాన్, ఎర్రవెల్లి వంశీ, ఎండీ అస్లాం, తుడుము అజిత్, మిర్యాలకార్ నాగరాజు, ఎండీ సమీర్, కార్యవర్గ సభ్యులుగా మద్దుల నవీన్ రెడ్డి, మొద్దు విజయ్‌రెడ్డి, దేశపాండి సాయి, మస్కూరి మహేశ్, మంగూరపు వెంకటేశ్, బందారపు ప్రణయ్‌రెడ్డి, ఎండీ ఫారూఖ్, కూర అవినాశ్, పారిపెల్లి భాస్కర్, విష్ణుపాటిల్, సయ్యద్ అన్వార్, ఇమ్రాన్‌ను ఎన్నుకున్నారు. అనంతరం వారు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను కలిశారు. ఈ ఎన్నికలు క్లబ్ వ్యవస్థాపకుడు మాద ఉదయ్‌కుమార్, సలహాదారులు ఎండీ ఫిరోజ్, ముద్రకోల దేవరాజు, ఎండీ అఫ్రోజ్, మామిడి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా నజీర్

బోయినపల్లి: కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎండీ నజీర్‌ను నియమిస్తున్నట్లు మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మేడిపల్లి సత్యం, షేక్ ఉస్మాన్ పాషా, వన్నెల రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అనుమతి లేకుండా టపాసుల అమ్మినవారిపై కేసు

సిరిసిల్లక్రైం: స్థానిక బతుకమ్మ ఘాట్ వద్ద అనుమతులు లేకుండా టపాసులు అమ్ముతున్న సిరిసిల్లకు చెందిన రమణ, భిక్షపతి అనే ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఉపేందర్ తెలిపారు.

ఆర్థికసాయం

ఎల్లారెడ్డిపేట: ఇటీవల అనారోగ్యంతో మరణించిన బెస్త ఎల్లం కుటుంబాన్ని ఎల్లారెడ్డిపేట సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి సోమవారం పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

వయోజనులు ఓటుహక్కు వినియోగించుకోవాలి

- జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సంపతి రమేశ్

తంగళ్లపల్లి: ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని అందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సంపతి రమేశ్ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో సోమవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ డబ్బులకు ఓటును అమ్ముకోవద్దని, స్వేచ్ఛగా ఓటువేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ సావనపల్లి రవివర్మ, కాసుపాక శంకర్, టి.శ్రీనివాస్, అంతటి తిరుపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేశ్

రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపీపీకి గాయాలు

కోనరావుపేట: మండలం సుద్దాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపీపీ మ్యాకల రజినికి గాయాలయ్యాయి. ఎన్నికల ప్రచారం నిమిత్తం రజిని కొన్ని రోజులుగా తన ద్విచక్రవాహనంపై వస్తూ వెళుతున్నారు. నిజామాబాద్‌లో సోమవారం నిర్వహించే ఇంటింటా ప్రచారం కోసం వేములవాడ నుంచి వస్తుండగా, సుద్దాల ఉన్నత పాఠశాల వద్ద వాహనం అదుపుతప్పి పడింది. వెంటనే ఆమెను కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.

కళోత్సవ్‌లో ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిపేట: త్రీడీ ఆర్ట్స్ విభాగంలో రాచర్ల బొప్పాపూర్ జెడ్పీ స్కూల్ విద్యార్థిని రామ అక్షర ప్రథమ బహుమతి సాధించింది. గైడ్ టీచర్‌గా భూక్య హజునాయక్ వ్యవహరించారు. హెచ్‌ఎం వెంకటరమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

సిరిసిల్లటౌన్: ఎస్సీ వర్గీకరణకై త్వరలోనే కమిటీ వేస్తామని ప్రధాని మోదీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల పదో వార్డులో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం నిర్వహించారు. కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వర్గీకరణతో మాదిగ ఉపకులాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సముచిత స్థానం అంది



క్షీరాభిషేకం చేస్తున్న 10వ వార్డు ప్రజలు

ప్రధాని దిష్టిబొమ్మ దహనం

గంభీరావుపేట: మండల కేంద్రంలో మాల మహానాడు నాయకులు ప్రధాని మోదీ దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఎస్సీలను విడదీసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయాలని ప్రధాని చూస్తున్నారంటూ ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీజేపీ నాయకులను ప్రచారంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. కుల, మత, వర్గాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తే సహించేది లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మల్యాల రాజవీర్, దోసల చంద్రం పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాల మహానాడు నాయకులు